

www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

ఆదివారం 10, నవంబర్ 2024 పేజీలు: 04



# మూసీ మురవనుంది..

## హైదరాబాద్ సిగలో అందమైన జలపాతం..

- ఆహ్లాదం అందించేందుకు సర్కార్ శ్రీకారం
- ప్రతిపక్షాల ఆందోళనలో అర్థం లేదు
- అభివృద్ధి పనులు వేగవంతం
- మూసీ నదిలో పడవలో సీఎం రేవంత్ ప్రయాణం
- అధికారులకు, ఇంజనీర్లకు పలు సూచనలు

వివరాలు 02లో..



## నేటి నుంచి కుటుంబ వ్యక్తిగత

# వివరాల సర్వే

- స్వగ్రామానికి సొంతింటికి వెళ్లాల్సిన అవసరం లేదు..
- ఎక్కడుంటే అక్కడే వివరాలు చెప్పొచ్చు
- గణేష్ రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ తొర్రూర్, తొర్రూర్ మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్

2లో

## తెలంగాణలో కులగణన

# విప్లవాత్మక మార్పు

## సర్కార్ కీలక నిర్ణయం..



తెలంగాణలో బీసీ కుల గణనకు ప్రత్యేక కమిషన్‌ను రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడం అభినందనీయమని పలువురు హర్షం ప్రకటిస్తున్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తామని తెలంగాణ కాంగ్రెస్ హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటుంది. గతంలో రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్రంకు వచ్చిన సందర్భంగా కులగణన చేస్తామని ప్రకటించడం జరిగింది. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో అమలు చేయుటకు సర్వే నిర్వహిస్తుంది. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీ తెలంగాణకు రావడం మరింత ప్రాధ్యానత సంతరించుకోనుంది. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పాలిత ప్రాంతాల లోని ఏ రాష్ట్రంలో కూడ కులగణన చేపట్టకపోవడం గమనర్హం. కాగా బీహార్ రాష్ట్రంలో మాత్రం కులగణన చేపట్టింది. మిగతా 2లో..

Focus mark

నేటి ఫోకస్ న్యూస్
ఆదివారం 10, నవంబర్ 2024

# మూసీ మురవనుంది..



**నేటి ఫోకస్‌న్యూస్, హైదరాబాద్:**
మూసీ నది రగడ ప్రతిపక్షాలకు రాగమైనా.. దాని అభివృద్ధి ఏ కోశాన ఆగదు గాక ఆదని స్వయాన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. ఈ మూసీ నదిని సుందరీకరణ చేస్తే హైదరాబాద్ నగరవాసులకు ఎంతో ఆహోల్లాదాన్ని, ఆనందాన్ని ఇచ్చినట్లు అవుతది. దీనిని అభివృద్ధి చేస్తే గతంలో పాలించిన పార్టీలకు వాయిస్ లేకుండ పోతుందని, ఏదో కుంటి సాకుతో అభివృద్ధి చేయకుండ విశ్వప్రయత్నాలు చేస్తున్నాయని కాంగ్రెస్ ప్రభుత్వ మంత్రులు, ఎమ్మెల్యేలు అంటున్నారు. మూసీ నదిని ఆనుకొని పేదలు ఇండ్లు నిర్మించు కోవడం వల్ల వారు రోగాల బారినపడుతున్నారని, మరో పక్కా మూసీ నదిలోని మురికి నీటిని తోడి విస్తరించాలంటే అక్కడి నుండి వారిని వేరే చోటుకు తరలించాలని ఎంతో దూరదుష్టితో రాష్ట్ర సర్కార్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వారికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు నిర్మించి ఖర్చులకు రూ. 25వేలు ఇచ్చి వాహనాలను తెప్పించి క్షేమంగా వారిని తరలిస్తుంటే మూసీ ప్రక్షాళనఅని, హైడ్రాని పేదలను బలవంతంగా ఇక్కడి నుండి తరలిస్తున్నారని ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టాయి. అయినా సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి వర్గం ప్రతిపక్షాళ తప్పుడు ఆరోపణలను పెడచెవిన పెట్టి మూసీసుందరీకరణకు శ్రీకారం చుట్టారు. నిన్న సీఎం రేవంత్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని పనులను మరింత వేగవంతం చేశారు. అంతేకాదు మూసీనదిలోకి పడవలో నది అంతా కలియ తిరిగి సంబంధిత ఇంజనీర్లకు, ఉన్నతాధికారులకు పలుసూచనలు చేశారు.

**మూసీ నది చరిత్ర..**

వికారాబాద్ జిల్లా అనంతగిరి కొండల్లో మూసీ నది పుట్టింది. అక్కడి నుండి నల్గొండ జిల్లా, వాడపల్లి వద్ద కృష్ణా నదిలో కలుస్తుంది. 2,168 అడుగుల ఎత్తులో పుట్టి.. తూర్పు దిశగా ప్రవహించి హైదరాబాద్ గుండా ప్రవహిస్తుంది.. ఒకప్పుడు హైదరాబాద్ నగర ప్రజల దాహార్తిని తీర్చిన మూసీ..అప్పుడు మూసీ నది సహజమైన స్వచ్ఛత, మనోహరమైన వైభవం, మంత్రముగ్ధులను చేసే అందంగా ఉండేది. ఒకప్పుడు మూసీ నది హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీర్చేది. మూసీ ఉపనదిపై హుస్సేన్ సాగర్ సరస్సును నిర్మించారు అంటే.. మూసీ నీరు ఎంత స్వచ్ఛంగా ఉండేదో అర్థం చేసుకోవచ్చు. మూసీ నదిపై హైదరాబాద్ నగరంలో దాదాపు ఏడు వంతెనలు ఉన్నాయి. మూసీనది సుందరీకరణకు శ్రీకారం నగర విస్తరణ, రసాయన కాలుష్యాలు, ఆక్రమణల కారణంగా మనం ఇప్పుడు సుందరమైన మూసీ నదిని కోల్పోయాము. ఇటీవల మూసీ ప్రక్షాళనపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఘాటుగా స్పందించింది. దీంతో దాని పరిసర ప్రాంతాల్లో సుందరీకరణ ప్రారంభమైంది. చెక్ డ్యామ్‌లు నిర్మాణం, బోటింగ్ ఏర్పాట్లపై తెలంగాణ ప్రభుత్వం దృష్టి పెట్టింది. మూసీ అభివృద్ధి కోసం.. మూసీ రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసింది. మూసీ సుందరీకరణలో భాగంగా నాగోల్ సమీపంలో వాక్ పాత్ కూడా నిర్మించారు. సుందరీకరణ వేగంతానికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న పనులకు నగర ప్రజలు, మేధావులు, ప్రతిఒక్కరు హర్షం ప్రకటిస్తున్నారు.



## నేటి నుంచి కుటుంబ వ్యక్తిగత వివరాల సర్వే

**తొర్రూర్, (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 09:**
రెండోదశ సమగ్ర కుటుంబ సర్వే శనివారం ప్రారంభం కానుందని రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ గణేష్ మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుటుంబ వ్యక్తిగత వివరాలను గణకులు(ఎన్యూమరేటర్లు) సేకరిస్తారు. వృత్తి, వ్యాపార, ఉద్యోగాల కోసం స్వగ్రామంలోని ఇల్లు వదిలి. దూరప్రాంతాల్లోని పట్టణాలు, నగరాల్లో నివసించే వారికి రాష్ట్ర ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. ఒక కుటుంబం ప్రస్తుతం ఎక్కడ నివసిస్తుంటే అక్కడే గణకుల వద్ద తమ వివరాలను నమోదు చేయించుకునే అవకాశమిచ్చింది. ఆధార్ కార్డులో చిరునామా ఉన్న చోటికి, సొంతింటికి, స్వగ్రామానికి వెళితేనే కుటుంబ వివరాలు నమోదు చేస్తారనే అపోహ వద్దని రాష్ట్ర ప్రణాళికశాఖ సూచించింది. కుటుంబ సభ్యుల వ్యక్తిగత ఆధార్, సెల్‌ఫోన్ నంబర్లు, ప్రశ్నపత్రంలో అడిగిన వివరాలన్నీ తెలపాలి. ఆధార్, రేషన్‌కార్డు, పట్టాదారు పాసుపుస్తకం, బ్యాంకు పాసుపుస్తకం వంటివి అందుబాటులో ఉంచుకుంటే సర్వే కోసం వచ్చిన గణకులకు త్వరగా సమాచారం ఇవ్వవచ్చని అధికారులు తెలిపారు.

**ఇంటి నెంబర్, యజమాని పేర్ల నమోదు పూర్తి..**

ఇంటి నంబరు, యజమాని పేరు నమోదు సర్వే ఈనెల 6 నుంచి 8 వరకు పూర్తిచేశారు. ఒక్కో గణకుడికి 150 నుంచి 175 ఇళ్ల దాకా కేటాయించడంతో వీటి నంబర్ల నమోదుకు బుధ, గురు, శుక్రవారాల వరకు ప్రభుత్వం సమయం ఇచ్చింది. అక్కడక్కడా కొన్ని ఇళ్లు మిగిలాయి. వాటి వివరాల నమోదు శనివారం పూర్తిచేస్తారు. వీటి ఆధారంగా ప్రతి ఇంటికీ వెళ్లి ప్రతి కుటుంబంలోని సభ్యులందరి సమగ్ర వివరాల నమోదును ఈనెల 20వ తారీకు వరకు పూర్తి చేయాలనే లక్ష్యాన్ని ప్రభుత్వం నిర్దేశించిందని అన్నారు. ఇప్పటికీ అన్ని వార్డులలో ప్రక్రియ వేగవంతం చేశామన్నారు మీ వార్డుకు వచ్చిన ఎన్యూమరేటర్స్ కూ సహకరించాలని వాళ్లు అడిగిన ప్రతిదీ అందుబాటులో ఉంచుకోవాలన్నారు.

## తెలంగాణలో కులగణన విప్లవాత్మక మార్పు

(మొదటిపేజీ తరువాయి..)

హైకోర్టు తీర్పునకు అనుగుణంగా ప్రత్యేక కమిషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. దేశంలోనే తొలిసారిగా తెలంగాణ రాష్ట్రంలో నవంబర్ 6 నుండి కులగణన చేపట్టడం అభినందనీయం. ఈ కులగణనలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, కుల సర్వే ప్రారంభం కానుంది. బీసీ రిజర్వేషన్లకు సంబంధించి భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు రాకుండా, న్యాయపరమైన చిక్కులు తలెత్తకుండా ఉండేందుకు కోర్టు తీర్పులను తప్పకుండా అనుసరించాలని స్పష్టం చేశారు. అందరి అభిప్రాయాల మేరకు వెంటనే బీసీ డెడికేటేడ్ కమిషన్ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ అధికారులను ఆదేశించారు. అందుకు సంబంధించిన ఉత్తర్వులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. స్థానిక సంస్థల రిజర్వేషన్ల విషయంలోనూ పారదర్శకంగా వ్యవహరించాలని సీఎం అధికారులను ఆదేశించడంతో బీసీ సంఘాలు, మీజీ ఎమ్మెల్సీ ఆర్.క్రిష్ణయ్య హర్షం ప్రకటించారు. కులగణన పూర్తయిన తర్వాతే స్థానిక సంస్థ ఎన్నికలు నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నట్టు సమాచారం. ఇప్పటికే సర్పంచ్ ఎన్నికలు ఆలస్యమవుతుం డటంతో.. ఉన్న రిజర్వేషన్ల ప్రకారం నిర్వహించాలన్న ఆలోచన కూడా చేస్తున్నట్టు మరో వాదన వినవస్తుంది. ఒకవేళ కుల గణన పూర్తి చేసి కొత్త రిజర్వేషన్లతో ఎన్నికలకు వెళ్లాలంటే మాత్రం.. స్థానిక సంస్థల ఎన్నికలు మరింత ఆసల్యం అయ్యే అవకాశం ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తమవుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడం జరుగుతుంది. అందులో భాగంగా కులగణను కూడ అమలు చేసేందకు బీసీ డెడికేటేడ్ కమిషన్ ఏర్పాటు చేయడం వల్ల ప్రతిపక్షాలు కూడ అందుకు సుముఖంగా ఉన్నట్లు తెలుస్తుంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కులగణన చేపట్టడం విప్లవాత్మకమైన మార్పుగా చెప్పవచ్చు.





## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య పరీక్షలు

**ఫోకస్ న్యూస్, ఓల్డ్ బోయిన్‌పల్లి/ కంటోన్మెంట్-నవంబర్ 09:**
ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్.లోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమనికి కూకట్ పల్లి నియోజకవర్గ మైనారిటీ బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఇజాజ్ భాయ్, బిఆర్ఎస్ పార్టీ ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ జనరల్ సెక్రెటరీ మేకల హరినాథ్, 119వ డివిజన్ మైనారిటీ అధ్యక్షుడు మీరాజ్ భాయ్, తెలంగాణ ఉద్యమకారులు వాసు యాదవ్, రాజు గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాబా బాయ్, జె.కే బాయ్, గౌస బాయ్, మరియు లయన్స్ క్లబ్ డాక్టర్స్, స్టాప్ తదితరులు పాల్గొన్నారు.



## గిరిజన తండాల్లో కుల గణనను పరిశీలిస్తున్న యూత్ కాంగ్రెస్ అచ్చంపేట తాలూక ఉపాధ్యక్షులు శ్రీనివాస్ నాయక్

**అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి)- ఆర్.భరత్ నవంబర్ 9:**
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలంలోని బుడ్డతాండ లో జరుగుతున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా హౌస్ లిస్టింగ్ సర్వే ప్రక్రియను స్థానిక అధికారులతో కలిసి యూత్ కాంగ్రెస్ అచ్చంపేట తాలూక ఉపాధ్యక్షులు ముడావత్ శ్రీనివాస్ నాయక్ పరిశీలించారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఇంటికి స్టిక్కర్ వేయాలని హౌస్ లిస్టింగ్ సర్వే అనంతరం చేపట్టనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఏ ఒక్క కుటుంబాన్ని కూడా విడిచిపెట్టవద్దని, అన్ని కుటుంబాల సమగ్ర వివరాలు సేకరణ చేయాలని ప్రజలు ఎలాంటి అపోహాలకు పోవద్దని వివరాలు గోప్యంగా ఉంచుతారని తెలిపారు. ఈ సర్వేను గ్రామ ప్రజలు సహకరించాలని చెప్పారు సర్వే నిర్వహణ పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరిగిందని ఒక్క ఇంటిని కూడా వదలకుండా సర్వే చేయాలని నిర్వహణకు ఎన్యుమరేటర్లు శశిరేఖ ,గ్రామ పంచాయతీ కార్యదర్శి లహరి, అంగన్ వాడి టీచర్ రజిత,బుడ్డతాండ కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల్,శ్రీను, లక్ష్మన్ భాష ,శివ , తులసి తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ప్రభుత్వ సూచనల ప్రకారం సమాచారాన్ని సేకరించాలి







## స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమాన్ని అర్హులు వినియోగించుకోవాలి

## జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

కురవి(నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 09

మండలం కేంద్రం లోని అయ్యగారి పల్లి గ్రామంలో శనివారం జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే, కురవి మండల కేంద్రంలో ఇంటింటి కుటుంబ సర్వే, స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో ఆయన పరిశీలించారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేలో తమ వివరాలను నమోదు చేసుకోవాలని ప్రజలకు సూచించారు, సర్వే చేసే ఎన్యుమినేటర్స్ ప్రభుత్వం సూచించిన నమూనా ప్రకారం ఖచ్చితమైన సమాచారం సేకరించాలని, విధులలో ఎలాంటి అలసత్వం వహించకుండా సర్వే నిర్వహించాలన్నారు..జిల్లావ్యాప్తంగా 4, మున్సిపల్ పరిధిలు ,18 మండలాలు సర్వే కోసం (1884) మంది ఎన్యుమినేటర్స్, (186) మంది సూపర్వైజర్లు, (18) మండలాలకు జిల్లాస్థాయి అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించి పారదర్శకంగా, వేగంగా, ప్రభుత్వ సూచనల ప్రకారం సర్వేను నిర్వహించుటకు పక్కా ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నామన్నారు.ౕత మూడు రోజులుగా హౌసింగ్ స్టిక్కరింగ్ పూర్తి చేశామని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా చర్యలు తీసుకొని రోజువారి నివేదికలు తెప్పించడం జరుగుతుందని అన్నారు, సర్వే చేసిన రికార్డులను అత్యంత జాగ్రత్తగా భద్రపరచడం జరుగుతుందన్నారు..రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు జిల్లాలో స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, మార్పులు చేర్పులు తదితర అంశాల కోసం అన్ని పోలింగ్ కేంద్రాలలో బూతులు అధికారులు సిద్ధంగా ఉంటారని ఆయన తెలిపారు,

కలెక్టర్ వెంట కురవి ప్రత్యేక అధికారి బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, తహసిల్దార్ సునీల్ రెడ్డి,ఎంపీడీవో వీరబాబు, తదితరులు పాలొగొన్నారు.



# సమగ్ర సర్వేకి సహకరించండి

## కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జంపన ప్రతాప్

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ నవంబర్ 09:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర సర్వేకు ప్రజలందరూ సహకరించాలని, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జంపన ప్రతాప్ సూచించారు. నియోజకవర్గంలోని బోయిన్ పల్లిలో సమగ్ర సర్వే ఎన్యుమరేటర్లు జంపన ప్రతాప్ నివాసంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ... సర్వే కోసం ఇంటికి వచ్చిన అధికారులపై దురుసుగా ప్రవర్తించకుండా వారు అడిగిన వివరాలను తెలపాలని కోరారు. సర్వే ఎన్యుమరేటర్లు కూడా ఇళ్లకు వెళ్ళినపుడు ఇంటి వారితో మర్యాదగా ప్రవర్తించాలని, సర్వేను సక్రమంగా చేయాలనీ తెలిపారు. తమ కుటుంభ సభ్యులతో పాటు సోదరుడి కుటుంభ సభ్యుల వివరాలు. ఇతర వివరాలను తెలిపామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ధఫేదార్ విజయ్, ఎన్యుమరేటర్లు పుష్పలత, అనూష, తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహా ప్రతిష్టాపన( పెద్ద గౌడ్ ) ఆధ్వర్యంలో అన్నదాన ప్రసాదము

ఫోకస్ న్యూస్ ప్రతినిధి( స్టేట్ కోఆర్డినేటర్ భామిని రఘుపతి ) నవంబర్ : 9



సదాశివపేట మండల పరిధిలోని ఇశ్రీతాబాద్ గ్రామంలో ఆంజనేయ గణపతి దత్తాత్రేయ స్వామివార్ల విగ్రహా ప్రతిష్టాపన మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హోమం, గణపతి, నవగ్రహ, రుద్ర హోమాలు, అంకురార్పణ తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం బుదేరా నాగరాణి నర్సింలు గౌడ్ (పెద్ద గౌడ్) ఆధ్వర్యంలో భక్తులకు మహా అన్నప్రసాద%శీ% వితరణ చేయడం జరిగింది. ఈ విగ్రహా ప్రతిష్టాపనలో చింత సాయినాథ్ పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాములు గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో అల్పాహార ప్రసాద వితరణ పంపిణీ

## కార్తీక మాసం ప్రారంభమైన సందర్భంగా ఆలయంలో పోటెత్తిన భక్తజనం

## గోవింద నామ స్మరణతో మారు మ్రోగిన ఆలయ అంతర్ ప్రవేశం

## ప్రాధాన్యతను సంతరించుకున్న గోపూజ,గోప్రదక్షిణలు

తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 09



పట్టణ కేంద్రంలోని కంఠయపాలెం రోడ్డులో గల స్థానిక శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం ప్రారంభమైన సందర్భంగా భక్తజనం పోటెత్తింది. ఆలయ అంతర్ ప్రవేశము అంతా గోవింద నామ స్మరణతో మారు మ్రోగింది. గోపూజ ప్రదక్షిణ ఒంటి కార్యక్రమాలు కొనసాగాయి. ఈ సందర్భంగా తొర్రూర్ వికాస తరంగిణి శాఖ ఆధ్వర్యంలో ప్రతి శనివారం నిర్వహించే శాశ్వత శనివార అల్పాహార ప్రసాద కైంకర్యా సేవలో భాగంగా ఈ శనివారం తొర్రూరు పట్టణ వ్యాపార ప్రముఖులు శ్రీ రమణ మెడికల్ షాపు యజమాని నాళ్ళ కృష్ణమూర్తి అనసూయ దంపతులు ఆలయానికి వచ్చిన భక్తులకు అల్పాహార ప్రసాద వితరణ పంపిణీ చేశారు. అనంతరం ఆరుట్ల శ్రీకాంతాచార్యులు వీరి గోత్రనామాలతో అర్చన చేసి ఈ దంపతులకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపకులు డాక్టర్ కుందూర్ గీతా రాజేందర్ రెడ్డి దంపతులు ఈ శనివారం అల్పాహార ప్రసాద వితరణ పంపిణీ కార్యక్రమాన్ని చేసి దాతగా వ్యవహరించిన నాళ్ల కృష్ణమూర్తి అనసూయ దంపతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు పట్టణ వ్యాపార ప్రముఖులు బోనగిరి శంకర్, ప్రతాపని వెంకటేశ్వర్లు, చలువాది సత్యనారాయణ, రామ ఉపేందర్, తమ్మి రమేష్, చిదిరాల నవీన్ కుమార్, వేద వెంకటేశ్వర్లు, మణికంఠ శ్రీనివాస్, గుమ్మడవెల్లి మధు, వల్లపు మధు, వేంశెట్టి జగదీష్, పెరుమాండ్ల రమేష్, గుమ్మడవెల్లి రమేష్, మా శెట్టి రమేష్, మా శెట్టి చంద్రయ్య, ఆర్ సి చంద్రమౌళి, దొడ్డ శ్రీనివాస్, ఎన్ ఎన్ రెడ్డి, బిజ్జాల సంపత్, విలేకరులు ఇమ్మడి రాంబాబు, నాళ్ల శ్రీనివాస్, చౌడవరపు రాము తదితర భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

# ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ శాంతి సౌభ్రాతృత్వాలను కాపాడటమే న్యాయవ్యవస్థ లక్ష్యం










### చట్టం దృష్టిలో అందరూ సమానమే బండపెల్లి వెంకన్న ప్రముఖ న్యాయవాది,(అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్)జూనియర్ సివిల్ కోర్టు తొర్రూర్

తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 09

లీగల్ సర్వీసెస్ అథారిటీస్ జ్ఞాపకార్థం లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ టీచర్స్ ఆధ్వర్యంలో శనివారం జాతీయ న్యాయ సేవా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అఫ్ తొర్రూర్ టీచర్స్ అధ్యక్షులు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత చింతల సురేష్ తన సహచర క్లబ్ సభ్యులతో కలిసి పట్టణ కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టులో సేవలందిస్తున్న ఎజీపీ (అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్) బండపల్లి వెంకన్న తో పాటు మరి కొంతమంది న్యాయవాదులు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కల్వకులను ప్రవీణ్ రాజు, వల్లపు మధుసూదన్ వల్లపు మహేష్, కల్వకొలను జనార్దన్ రాజు, జూనియర్ న్యాయవాది మహిళా న్యాయవాది అయిన విజయ తదితర న్యాయవాదులను సన్మానించారు. ఈ సందర్భంగా ఏ జి బి బండపల్లి వెంకన్న మాట్లాడుతూ లైన్స్ క్లబ్ ఆఫ్ తొరూర్ టీచర్స్ వారు న్యాయవాదులను సన్మానించడం అనేది ప్రజలకు సేవలు అందించే న్యాయవ్యవస్థనే సన్మానించడమేనని అన్నారు. అంతేకాకుండా లీగల్ సర్వీసెస్ అథారిటీస్ ఆక్ట్ 1995లో ఆమోదించబడి అదే సంవత్సరం నవంబర్ 9 నుండి అమలులోకి వచ్చింది లీగల్ సర్వీసెస్ అథారిటీస్ యాక్ట్ అనేటువంటిది అనేక లక్ష్యాలను కలిగి ఉందని ఇది ముఖ్యంగా సమాజంలోని బలహీనవర్గాలకు ఉచిత న్యాయ సేవలు అందించడం, న్యాయానికి సమాన ప్రాప్తిని నిర్ధారించడం, సామరస్య పూర్వకమైన పరిష్కారాలను అందించడం,, వివాద స్పదమైనటువంటి సమస్యలను వాటి యొక్క పరిష్కారాలను సులభతరం చేయడానికి లోక్ అదాలత్ లను నిర్వహించడం వంటివి అత్యున్నతమైనవని,చట్టం దృష్టిలో పౌరులందరూ సమానమేనని అందరికీ సమన్యాయం జరగడానికి న్యాయ వ్యవస్థ పని చేస్తుందని అన్నారు. అనంతరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు కల్వకొ లను ప్రవీణ్ రాజు మాట్లాడుతూ సమాజంలో అవసరార్థులకు, అనార్థులకు సేవలందిస్తూ అదేవిధంగా న్యాయవ్యవస్థలో పనిచేసేటువంటి న్యాయ వాదులను న్యాయ సేవా దినోత్సవం రోజు సన్మానించడం చాలా అభినందనీయమని ఈ సందర్భంగా టీచర్స్ క్లబ్ మిత్రులందరికీ కూడా ధన్యవాదాలు తెలుపుతూ అభినందించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో టీచర్స్ అధ్యక్షులు, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత చింతల సురేష్ మాట్లాడుతూ.. న్యాయవాదులు అనుక్షణం ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు శాంతి సౌభ్రాతృత్వాలను కాపాడేందుకు వారు చేస్తున్న సేవలు మరువలేని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రుర్ టీచర్స్ చార్టర్ అధ్యక్షులు సూరం ఉపేందర్ రెడ్డి , పూర్వాధ్యక్షులు టీచర్స్ క్లబ్ డయాబెటిక్ ప్రెసిడె ంట్ రాయిపెల్లి యాకయ్య, బాతుక బుచ్చి రామయ్య,తోట రమేష్, చింతల రామన్న తదితరులు పాల్గొన్నారు..



## బిఆర్ఎస్ పార్టీలో చేరిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి మచ్చ శ్రావణ్ రాయపర్తి

మండలంలోని మైలారం గ్రామంలోని ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చెర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర తొలి దశ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు సమీక్షలో పరుపాటి వెంట 500 మంది తన అనుచరులతో ఎర్రబెల్లి ఫామ్ హౌస్ లో బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు.. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి మాట్లాడుతూ గతంలో శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలోని ఎంతో కృషి చేశారని మిలియన్ మార్చ్ లో భాగంగా జైలుకు కూడా వెళ్లారు అని మీలాంటి ఉద్యమకారులను మా కంటికి రెప్పలా కాపాడుకుంటామని కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.... ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా పార్టీ నాయకులు గ్రామ పార్టీ నాయకులు సోషల్ మీడియా కోఆర్డినేటర్లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్రంలో కులగణన విప్లవాత్మకమైన మార్పు

### సర్కార్ కీలక నిర్ణయం

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి

తెలంగాణలో బీసీ కుల గణనకు ప్రత్యేక కమిషన్‌ను రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడం అభినందనీయమని పలువురు హర్షం ప్రకటిస్తున్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని తెలంగాణ కాంగ్రెస్ హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటుంది.గతంలో రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్రంకు వచ్చిన సందర్భంగా కులగణన చేస్తామని ప్రకటించడం జరిగింది. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో అమలు చేయుటకు సర్వే నిర్వహిస్తుంది. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీ తెలంగాణకు రావడం మరింత ప్రాధ్యానత సంతరించుకోనుంది. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పాలిత ప్రాంతాలలోని ఏ రాష్ట్రంలో కూడ కులగణన చేపట్టకపోవడం గమనర్షం. కాగా బీహార్ రాష్ట్రంలో మాత్రం కులగణన చేపట్టింది. హైకోర్టు తీర్పునకు అనుగుణంగా ప్రత్యేక కమిషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. దేశంలోనే తొలిసారిగా తెలంగాణ రాష్ట్రంలో నవంబర్ 6 నుండి కులగణన చేపట్టడం అభినందనీయం.ఈ కులగణనలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, కుల సర్వే ప్రారంభం కానుంది. బీసీ రిజర్వేషన్లకు సంబంధించి భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు రాకుండా, న్యాయపరమైన చిక్కులు తలెత్తకుండా ఉండేందుకు కోర్టు తీర్పులను తప్పకుండా అనుసరించాలని స్పష్టం చేశారు. అందరి అభిప్రాయాల మేరకు వెంటనే బీసీ డెడికేటేడ్ కమిషన్ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ అధికారులను ఆదేశించారు. అందుకు సంబంధించిన ఉత్తర్వులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు.స్థానిక సంస్థల రిజర్వేషన్ల విషయంలోనూ పారదర్శకంగా వ్యవహరించాలని సీఎం అధికారులను ఆదేశించడంతో బీసీ సంఘాలు, మీజీ ఎమ్మెల్సీ ఆర్.క్రిష్ణయ్య హర్షం ప్రకటించారు. కులగణన పూర్తయిన తర్వాతే స్థానిక సంస్థ ఎన్నికలు నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నట్టు సమాచారం. ఇప్పటికే సర్పంచ్ ఎన్నికలు ఆలస్యమవుతుండటంతో.. ఉన్న రిజర్వేషన్ల ప్రకారం నిర్వహించాలన్న ఆలోచన కూడా చేస్తున్నట్టు మరో వాదన వినవస్తుంది. ఒకవేళ కుల గణన పూర్తి చేసి కొత్త రిజర్వేషన్లతో ఎన్నికలకు వెళ్లాలంటే మాత్రం.. స్థానిక సంస్థల ఎన్నికలు మరింత ఆసల్యం అయ్యే అవకాశం ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తమవుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడం జరుగుతుంది. అందులో భాగంగా కులగణను కూడ అమలు చేసేందకు బీసీ డెడికేటేడ్ కమిషన్ ఏర్పాటు చేయడం వల్ల ప్రతిపక్షాలు కూడ అందుకు సుముఖంగా ఉన్నట్లు తెలుస్తుంది.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కులగణన చేపట్టడం విప్లవాత్మకమైన మార్పుగా చెప్పవచ్చు.



## SDF ద్వారా నిధులు మంజూరు

ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( స్టేట్ కోఆర్డినేటర్ భామిని రఘుపతి ) నవంబర్ : 9



సదాశివపేట పట్టణంలోని స్థానిక 2వ వార్డులోని శివపురికాలనీ నందు తూర్పు జగ్గారెడ్డి సహకారంతో SDF నిధులద్వారా ఒక్కొక్క బోర్ కు గాను 2,00,000 చొప్పున 4 బోర్లకు మొత్తం 8,00,000 రూపాయలను మంజూరు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని TGIIC చైర్మన్ తూర్పు నిర్మల రెడ్డి చేతుల మీదిగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ పరంజ్యోతి గారు,CDC చైర్మన్ గడీల రాంరెడ్డి , AMC చైర్మన్ కుమార్ ,కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ మునిపల్లి సత్యనారాయణ ,కౌన్సిలర్స్ గుండు రవి, శంకర్ గౌడ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు చిరు,కోడూరు శరత్, బిట్ల ప్రేమ్,రాములు గౌడ్,వెంకన్న కాలనీ వాసులు తాహెర్,జీవన్,సర్వర్ పాషా,నాని తదితరులు పాల్గొనడం జరిగింది.

# పేటలో ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



### కోడూర్ శరత్ చంద్ర ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు

ఫోకస్ న్యూస్ ప్రతినిధి( స్టేట్ కోఆర్డినేటర్ భామిని రఘుపతి ) నవంబర్ : 9

సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా శుక్రవారం రాత్రి 23 వార్డు లో ఇంచార్జ్ కోడూర్ శరత్ చంద్ర ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీ జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి గారు పాల్గొని ఆమె చేతుల మీదుగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు అభిమానులకు తినిపించడం జరిగింది.ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ మా ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు నూరేళ్లు చల్లగా బ్రతకాలని ఆ దేవుని వేడుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సి డి సి చైర్మన్ గడిల రామ్ రెడ్డి, కౌన్సిలర్ గుండు రవి, పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ సడాకుల కుమార్, కాంగ్రెస్ నాయకులు చిరంజీవి, శంకర్ గౌడ్, అర్షద్ పటేల్, రాయపాటి రమేష్, తుకారం, బిట్ల ప్రేమ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.